# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 166 | శుక్రవారం 30 మే 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, WARANGAL,HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY



రిపోర్టర్లు కావలెను




జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

97051 46268 77805 51339 98491 98098


## పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి ఎందుకు తలొగ్గారు**

**యుద్ధం ఆపితే అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు**

**గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు**

**ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు**

**జైహింద్ ర్యాలీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు**

**మేడ్చల్,మే29:** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జైహింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి

మిగతా 2వ పేజీలో..





## వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

**రాష్ట్రంలో 'నిర్మమత' ప్రభుత్వం నడుస్తోంది**

**ఇటీవలి అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ**

**ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా**

**ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు**

**బెంగాల్ ర్యాలీలో మమతపై విరుచుకుపడ్డ మోడీ**

**కోల్‌కతా,మే29:** ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో' నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జీకి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం

మిగతా 2వ పేజీలో..

## కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్

**బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్రలు**

**తనపై లేనిపోని కథనాలు.. పెయిడ్ ఆర్టికల్స్**

**కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు**

**కేసీఆర్ మాత్రమే మా నాయకుడు**

**ఆయనను నడిపించే మొగోళ్లా మీరు**

**కేసీఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం**

**కేసీఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు**

**కావాలనే నిజామాబాద్‌లో నన్ను ఓడించారు**

**నా జోలికి వస్తే.. నేనసలే మంచిదాన్ని కాదు**

**కేటీఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన కవిత**




**హైదరాబాద్,మే29:** కేసీఆర్ కుటుంబ రాజకీయం ముదరిపాకాన పడింది. రాజకీయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ.. అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తున్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై

మిగతా 2వ పేజీలో..

## బెంగాల్‌పై సాధింపు చర్యలు తగవు

**ప్రధాని వ్యాఖ్యలపై మమతా బెనర్జీ ఫైర్**

**టీవీ చర్చకు సిద్ధమేనా అంటూ సవాల్**

2

### ఒకే కుటుంబంలో కొవిడ్ నిర్ధారణ

2

### 2న అసైన్ భూములకు పట్టాల పంపిణీ

**ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత**

**భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

### ఫోన్‌ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

**మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే**

**మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం**



## మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్ట్ !

**హైదరాబాద్, మే 29** మావోయిస్టు నాయకుడు కునియం హిడ్మా అలియాస్ మోహన్‌ను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఉదయం బోయిపరిగుడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెటగుడ గ్రామ సమీపంలో కూంబింగ్ నిర్వహించిన బలగాలకు హిడ్మా చిక్కినట్లు కోరాపుట్ జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ తెలిపారు. హిడ్మా నుంచి ఒక AK47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.మావోయిస్టులు ఉన్నారన్న కచ్చితమైన సమాచారంతో మే 28 రాత్రి డిస్ట్రిక్ వాలంటరీ ఫోర్స్‌తో కలిపి ఆపరేషన్ చేపట్టారు జిల్లా పోలీసులు. ఈక్రమంలోనే అడవుల్లోకి వెళ్లగా మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీనికి ప్రతిస్పందనగా పోలీసులు కాల్పులు జరపడంతో నక్సలైట్లు తప్పించుకుని పారిపోగా హిడ్మా బలగాలకు చిక్కాడు. ఛత్తీస్‌గఢ్ బీజాపుర్‌కు చెందిన హిడ్మా 2007 నుంచి మావోయిస్టు ఉద్యమంలో ఉన్నట్లు పోలీసులు వివరించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలోని మల్కన్‌గిరి, కోరాపుట్, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, బిజాపూర్‌లో మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. 2020 నుంచి 2023 వరకు పలు ఎన్‌కౌంటర్లతోపాటు అనేక హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు వివరించారు.తొలుత మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా బలగాలకు చిక్కారు అని ప్రచారం జరిగింది. ఆ తర్వాత పోలీసులు వివరాలు వెల్లడించిన తర్వాత బలగాలకు చిక్కిన హిడ్మా, అగ్రనేత హిడ్మా వేరని స్పష్టమైంది. అగ్రనేత మడివి హిడ్మా ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ 1కు కమాండర్‌గా ఉన్నారు.



### ఉత్తమ నటుడిగా గద్దర్ అవార్డు

**ఇదొక గౌరవంగా భావిస్తున్నా: అల్లు అర్జున్**

3

## నీచ రాజకీయాలు చేసే అలవాటు బీజేపీకి లేదు

**పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పదినెలల్లో రేవంత్ ముంచాడు**

**బీఆర్ఎస్ విలీనంపై నాకు తెలియదు**

**కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు**

**కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా**

**మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి**

2



### భారత్ బ్రహ్మోస్‌తో దెబ్బతిన్నాం

**ఎయిర్‌బేస్‌లు ధ్వంసం అయింది నిజమే**

**మరోమారు అంగీకరించిన పాక్ ప్రధాని**

3

### పాక్ గూఢచర్యంలో ప్రభుత్వ ఉద్యోగి

3

**జైసల్మేర్‌లో షకుర్ ఖాన్ అరెస్ట్**

**సంబంధాలపై పోలీసులు ఆరా**



### యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ అరెస్ట్

3

**చెన్నైలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు**